# వైఎస్సార్‌సీపీలో జోష్


సీఎం వైఎస్ జగన్ వస్తుండగా రోడ్డుకు ఒక వైపు ఆనందంతో ఎదురు చూస్తున్న మహిళలు, అభిమానులు (ఫైల్)

**సార్వత్రిక ఎన్నికల ముంగిట్లో వైఎస్సార్‌సీపీలో రెట్టించిన జోష్ కనిపిస్తోంది. కావలిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన 'మేమంతా సిద్ధం' సభ సూపర్ సక్సెస్ కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొంది. ఈ సభకు అంచనాలకు మించి జనం, ముఖ్యంగా మహిళలు రావడంతో ఆ పార్టీ నేతలే ఆశ్చర్యపోయారు. సభకు లక్షన్నర మంది వస్తారని అంచనాలతో ఏర్పాట్లు చేయగా అంతకు మించి రావడంతో సభాప్రాంగణం సరిపోక జనాలు హైవేపైన కిలోమీటర్ల మేర నిలబడి జగన్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న విషయం తెలిసిందే. సభ తర్వాత కావలిలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.**

- 'మేమంతా సిద్ధం' సూపర్ సక్సెస్
- పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం
- మారుతున్న రాజకీయ సమీకరణాలు

**కావలి :** 'మేమంతా సిద్ధం' సభ తర్వాత మంత్రదండం వేసినట్లు కావలిలో వైఎస్సార్‌సీపీ అత్యంత బలీయ శక్తిగా మారింది. ఆ పార్టీ కేడర్ సమరోత్సాహంతో ఉంది. కావలిలో నిర్వహించిన 'మేమంతా సిద్ధం'కు పార్టీ పెద్దలు ఆశించిన స్థాయికి మించి జనం తరలి రావడంతో ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన ప్రజల్లో ఉన్న విశ్వాసం, అభిమానానికి అద్దం పడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వచ్చిన మార్పుతో తమ గుండెల నిండా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపాన్ని నింపుకున్నారు. పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ఆయన్ను చూసేందుకు ప్రతి గ్రామం నుంచి జనాలు తిరునాళ్లకు వచ్చినట్లుగా భారీగా తరలివచ్చారు. సభకు లక్షన్నర మంది వస్తారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. అందులో ఒక్క కావలి నియోజకవర్గం నుంచే 50 వేల మందికి పైగా వస్తారని అంచనా. అయితే అంతకు మించి రెట్టింపు స్థాయిలో జనం కదలి వచ్చి కావలి చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించారు. సభ ఆద్యంతం యువత, మహిళలు పూనకం వచ్చినట్లు దిక్కులు పిక్కటిల్లేలా కేరింతలు, సిద్ధం.. సిద్ధం అంటూ చేసిన నినాదాలతో హోరెత్తింది. ఈ ఉత్సాహం, అభిమానం వారి గుండెల్లో జగన్‌కు ఉన్న స్థానాన్ని ప్రతిబింబించింది. మేమంతా సిద్ధం సభ తర్వాత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజానీకంలో కూడా ఎన్నికల గాలి ఎటువైపు ఉందో తేలిపోయింది. ఈ పరిణామాలతో ఆ మరుసటి రోజు నుంచే టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు మొదలయ్యాయి. పట్టణంలోని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసం వద్ద ప్రతి రోజూ చేరికల కోలాహలం నెలకొంది. మరో వైపు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని కూడా వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరం చేశారు.

**ఈ ఎన్నికలు కావలి భవిష్యత్‌కు దిశా నిర్దేశం**

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కావలికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండడం, ఇక్కడే 'మేమంతా సిద్ధం' సభ నిర్వహించి జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరించడంతో పాటు బస్సు యాత్ర సందర్భంగా ప్రస్తావించిన విషయాలు కూడా నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతిపై ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్లతో కావలిలో ప్రగతికి అడుగులు పడ్డాయి. కేంద్ర విభాగాల్లో మంచి పట్టు ఉన్న విజయసాయిరెడ్డిని గెలిపించుకుంటే పారిశ్రామికంగా కూడా పురోగతి ఊపందుకునే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లతో పాటు కావలి, దగదర్తి, బోగోలు మండలాల పరిధిలో సుమారు ఆరు వేల ఎకరాలు సేకరించి పరిశ్రమలు స్థాపించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే 2 వేల ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ కూడా విడుదలైన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకోనుంది. దామవరం విమానాశ్రయం ఏర్పాటు కూడా ఖరారు కావడంతో కావలి నియోజకవర్గం ఉపాధి కేంద్రంగా మారనుంది. రానున్న ఐదేళ్లలో కావలి అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కనుంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులైన వేణుంబాక విజయసాయిరెడ్డి జిల్లా నుంచి ఎంపీ అభ్యర్థిగా మొట్ట మొదటిసారిగా పోటీ చేస్తుండడంతో కావలి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ సాధించే దిశగా పావులు కదుపుతున్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కందుకూరు ఎన్నికల పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు.

# మేలు చేసి ఓట్లు అడుగుతున్నాం


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మహిళా కౌన్సిలర్లు


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతకే ప్రాధాన్యత ఇచ్చి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేశామని, అనంతరమే రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఓట్లు అడుగుతున్నామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. మున్సిపల్ పరిధిలోని 6, 7 వార్డుల్లో సోమవారం ఇంటింటికి తిరిగి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. సంక్షేమ పథకాల ద్వారా ఆ లబ్ధిదారులకు అందిన మేలును వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నలుగురు మాజీ ఎమ్మెల్యేలు తనపై కలిసికట్టుగా ఓట్ల యుద్ధానికి వస్తున్నారని, వారికి డబ్బున్న మరో వ్యక్తి తోడయ్యారని ప్రజల ఆశీర్వాదంతో జగనన్న సంక్షేమ పథకాలతో తాను ఘన విజయం సాధిస్తానన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆమోదించి ఆశీర్వదిస్తున్నారనడానికి కిక్కిరిసిన ప్రజలతో విజయవంతం అవుతున్న సిద్ధం సభలే సాక్ష్యమన్నారు. ప్రజ లు ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన తీర్పు ఇచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలతో అది రుజువు అవుతుందన్నారు.

**పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక**

ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వద్దకు టిడ్కో భవనాల్లోని 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. త్వరలో టిడ్కో భవనాల వద్దకు వచ్చి వారితో ప్రత్యేకంగా సమావేశం అవుతానని, సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు జి వెంకట రమణమ్మ, డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, నాయకులు డాక్టర్ జే ప్రణీత్, నోటి వినయ్‌కుమార్, కొండా వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, కేతా రవి, సయ్యద్ జమీర్, కలాం, కొప్పోలు వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, ఈశ్వర్ రెడ్డి, వి లక్ష్మీరెడ్డి, కౌన్సిలర్లు నోటి విజయ్‌జ్యోతి, కె తిరుపతమ్మ, రాధిక, గుడి సంధ్య, కొండా స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆనం ఊసరవెల్లి రాజకీయం

- స్థిరత్వం లేని పదవీ కాంక్షితుడు
- సాగరం నేతల ఫైర్


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**సోమశిల:** టీడీపీ ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిది ఊసరవెల్లి రాజకీయమని, ఓ పార్టీలో స్థిరత్వంగా లేకుండా పదవీ కాంక్షే పరమావధిగా విలువలేని వ్యక్తి అని అనంతసాగరం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు దుయ్యబట్టారు. సోమవారం అనంతసాగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఆనం నిర్వహించిన ప్రజాగళం తుస్సుమనడంతో ఏం మాట్లాడాలో తెలియక మేకపాటి కుటుంబంపై బురద జల్లే వ్యాఖ్యలు చేయడం, ఆనం నీచ స్వభావాన్ని బయట పెట్టిందన్నారు. మొన్నటి వరకు పార్టీలో ఉండి జగనన్నకు జై కొట్టిన ఆనం నిస్సిగ్గుగా విమర్శించడం తగదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని తానే అభివృద్ధి చేశానంటూ పదేపదే ఢంకా భజాయించడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి అంటే కంటికి కనిపించే నిర్మాణాలు కాదని, ప్రజాజీవన ప్రమాణాలు మెరుగు పరచడమే అని, ఆ విషయాన్ని అర్థం చేసుకుంటే మంచిదని హితవు పలికారు. సంవత్సరాల తరబడి తాను భ్రమపడుతున్న నిర్మాణాలే అభివృద్ధి అనుకుంటే కొన్ని నెలల్లోనే ప్రతి గ్రామ పంచాయతీల్లో రూ.కోట్ల మేర పనులు జరిగి ఉన్నాయన్నారు. ఆనంకు గతంలో మంత్రిగా ఉన్నప్పుడు కొమ్మలేరు వాగు అభివృద్ధి గుర్తు రాలేదా అని, ఇప్పుడు దాని గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పార్టీలో సీటు ఇవ్వకుంటే ఇప్పుడు ఇంతటి వారయ్యేవారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్ శోభ, నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, బట్రెడ్డి నాగేంద్ర, చిలకా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యం జగన్‌తోనే సాధ్యం


రామస్వామిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి

**ఆత్మకూరురూరల్:** గాంధీజీ కలలుగన్న అవినీతి రహిత గ్రామ స్వరాజ్యానిన తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రామరాజ్యం సాధ్యమవుతుందని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని రామస్వామిపల్లిలో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి మద్దతుగా సోమవారం ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే ఇప్పటికే అమలవుతున్న పథకాలతో పాటు పేద ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితులు మరింతగా మెరుగు పడతాయన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయ సాయిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కుటుంబం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బోయలచిరివెళ్ల సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## డిప్లామా కోర్సులకు ఉద్యోగావకాశాలు మెండు

- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు


డిప్లామా విద్యార్థికి జాబ్ అచీవర్ సర్టిఫికెట్ అందజేస్తున్న శేషుకుమార్

**కావలి:** డిప్లొమో కోర్సు చేసిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని రామాయపట్నం పోర్టు జనరల్ మేనేజర్ ఎంవీఎస్ శేషుకుమార్ తెలిపారు. మండలంలోని రుద్రకోట వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం కళాశాల ప్రిన్సిపల్ సుశీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంవీఎస్ శేషుకుమార్ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఆర్‌జేడీ నిర్మల్‌కుమార్ ప్రియా, ఇండో సోల్ కంపెనీ సీఎండీ క్రాంతి కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శేషుకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లామా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు దూర ప్రాంతాల్లో ఉద్యోగావకాశాల కోసం వెళ్లకుండా రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ కంపెనీలో ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులను, బహుమతులను, జాబ్ అచీవర్స్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మేకపాటి


నివాళులర్పిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

**వరికుంటపాడు:** మండలంలోని విరువూరు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఎం.హనుమారెడ్డి కుమారుడు ఎం.వెంకటేశ్వర్లురెడ్డి (25)ఆదివారం గుండెపోటుతో బెంగళూరులో మృతి చెందాడు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు సోమవారం స్వగ్రామం విరువూరుకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉదయం గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ధైర్యంగా వుండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలిఅహ్మద్, నాయకులు ఎం.తిరుపతినాయుడు, ఎం.శ్రీనివాసులు తదితరులున్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం



**వరికుంటపాడు:** క్రీస్తు బోధనలు అనుసరణీయమైనవని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన సోమ వారం మండలంలోని జడదేవిలోని షాలేము ప్రార్థనా మందిరంలో జరుగుతున్న సువార్త పండగల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దీవెనలందించారు.

# మహిళాభ్యున్నతికి పెద్దపీట

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి


సిద్ధనకొండూరులో మహిళలతో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి


**కలిగిరి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పెద్దపీట వేశారని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సిద్ధనకొండూరు, కృష్ణారెడ్డిపాళెం పంచాయతీలోని కుదుములదిన్నెపాడు, నరసారెడ్డిపాళెం గ్రామాల్లో సోమవారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలు, పార్టీలకతీతంగా ఎటువంటి లంచాలకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలన్నారు. టీడీపీని నడిపే సత్తా ఆయన కుమారుడు లోకేష్‌కు లేదన్నారు. ఏ గ్రామానికెళ్లినా ప్రజల్లో అపూర్వ ఆదరణ కనిపిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటును వినియోగించుకోవాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న మేమంతా సిద్ధం సభలకు పోటెత్తుతున్న జనాదరణ చూస్తుంటేనే ప్రతిపక్షాలకు వణుకు పుడుతోందన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యురాలు నీసు కేశమ్మ, కృష్ణారెడ్డిపాళెం సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ, స్థానిక నాయకులు వెంకటరత్నం, రామభద్రరావు, శ్రీనివాసులు, వెంగళరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, యాదగిరి, మనోహర్, మోహన్ రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# తొగట వీర క్షత్రియులు వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**సంగం:** సంగంలోని తొగట వీరక్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఆంజనేయులుతో పాటు 100 కుటుంబాలు విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ముఖ్యమంత్రి తొగట వీర క్షత్రియుల గురించి ఆలోచన చేయలేదని, జగనన్న తమ కుటుంబాలు పడుతున్న కష్టాలను గుర్తించి ఏడాదికి రూ.24 వేలు చేనేత కార్మికులకు అందజేశారన్నారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, జగనన్న సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట సంగం మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తుంగా ఇందూదర్‌రెడ్డి, దేవసహాయం పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పొద్దున అలా.. రాత్రి ఇలా..


ఉదయం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ


రాత్రి : సర్పంచ్ రమణమ్మతో మాట్లాడిస్తున్న కర్నాటి రవీంద్రరెడ్డి

**సంగం:** రాజకీయాల్లో నైతిక విలువలు కొరవడ్డాయి. డబ్బులకు ప్రాధాన్యత పెరిగింది. పెత్తందార్ల పోకడలు రాజకీయాలను శాసిస్తున్నాయి. పొద్దున ఒక పార్టీలో చేరుతారు.. రాత్రికి తూచ్ అంటూ మరో పార్టీకే జైకొడుతున్న పరిస్థితులు చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారు. సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ సోమవారం ఉదయం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కలిసి తాను దివంగత పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సహకారంతోనే సర్పంచ్‌గా విజయం సాధించానని, తమ రాజకీయ ప్రయాణం మీతోనే అంటూ చెప్పారు. సాయంత్రం అయ్యే సరికి తాము టీడీపీలో కొనసాగుతామని విలేకరుల సమావేశంలో ప్రకటించడంతో స్థానిక ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

**భయపెట్టారా... ప్రలోభపెట్టారా..**

సంగంకు చెందిన కర్నాటి రవీంద్రరెడ్డి గతంలో టీడీపీలో ఉన్నారు. దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి గెలిచి మంత్రి అయ్యాక తన రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీలో చేరారు. గౌతమ్‌రెడ్డి సైతం కర్నాటిని సముచిత స్థానం కల్పించి గౌరవించారు. సర్పంచ్ ఎన్నికల్లో కర్నాటి చెప్పిన వ్యక్తిని బరిలో నిలబెట్టి గెలిపించారు. అయితే గౌతమ్‌రెడ్డి మరణాంతరం విక్రమ్‌రెడ్డితో కొనసాగుతున్నారు. తాజాగా టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆనం ప్యాకేజీలు ప్రకటించడంతో కర్నాటి పార్టీ ఫిరాయించారు. ఆయన వర్గంగా ఉన్న సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ సోమవారం సంగం వచ్చిన ఎమ్మెల్యేను కలిసి తాను సర్పంచ్‌గా గెలిచినప్పటి నుంచి ఎటువంటి సహాయం అందకపోగా గౌరవం సైతం దక్కలేదని వాపోయింది. కర్నాటి తమను చిన్నచూపు చూస్తున్నారని చెప్పుకుంది. దీంతో ఏ ఇబ్బంది వచ్చినా తాను ఉన్నానని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి భరోసా ఇవ్వడంతో సంతోషపడిన రమణమ్మ దంపతులు విక్రమ్‌రెడ్డితో ఇరువురు మెడలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేయించుకున్నారు. అయితే సాయంత్రానికి రమణమ్మ దంపతులు మెడలో టీడీపీ కండువాలు వేసుకుని తాము టీడీపీలో కొనసాగుతున్నామని చెప్పారు. మేకలు మేపుకుంటున్న తమను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పిలిపించి డబ్బులిస్తామని మెడలో కండువా వేశారంటూ చెప్పుకొచ్చారు. అయితే కర్నాటి రవీంద్రరెడ్డి తన అనుచరులతో సర్పంచ్ నిమ్మల రమణమ్మ, ఆమె భర్తను భయపెట్టి, ప్రలోభపెట్టి తన వద్దకు పిలిపించుకుని, టీడీపీ కండువా వేసి విలేకరులతో రమణమ్మను బలవంతంగా మాట్లాడించారనే ప్రచారం జరుగుతోంది.

# చెప్పింది చేయడమే జగన్ నైజం

- మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి


ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి

**మర్రిపాడు:** ఇచ్చిన మాట నెరవేర్చడం, చెప్పిన పని చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైజమని, మేనిఫెస్టో ప్రకటించి 99 శాతం హామీలను అమలు చేసి ప్రజాక్షేత్రంలో ధైర్యంగా ఓటు అడుగుతున్నారని, అలాంటి వారిని ప్రజలందరూ మరో మారు ఆశీర్వదించాలని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొంగూరులో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఐదేళ్ల చంద్రబాబునాయుడు పాలన చూశారని, అనంతరం వైఎస్సార్సీపీలో ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి పాలన చూశారని, ప్రజలే ఈ ప్రభుత్వాలు వ్యత్యాసాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో కష్టజీవులు, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైన విషయం ప్రతి గ్రామంలో తెలుస్తుందన్నారు. 2014లో మూడు పార్టీలు పొత్తులు పెట్టుకుని రాష్ట్రంలో అధికారం చేపట్టాయని, అప్పట్లో 600 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన విషయం ప్రజలెవ్వరూ ఇంత వరకు మరచిపోలేదన్నారు. 2019లో టీడీపీకి బుద్ధి చెప్పారని, మళ్లీ 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు పొత్తులతో వస్తూ హామీలు ఇస్తున్నారని, ప్రజలు వారికి సరైన తీర్పు ఇస్తే మళ్లీ కనిపించరన్నారు. హైలెవల్ కెనాల్‌ను రానున్న మూడేళ్ల కాలంలో పూర్తి చేసి మన నియోజకవర్గంతో పాటు ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం ఖాయమన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సైతం ప్రజల సమస్యలు పూర్తిగా తెలుసుకున్నారని, వీరిద్దరిని రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మెట్ట నియోజకవర్గాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిలోకి వస్తాయన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ హజరత్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, రఘురాం, సాధు వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

# విద్యుత్ వైర్లు చోరీ

**అనుమసముద్రంపేట:** మండలంలోని దూబగుంట జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం విద్యుత్‌వైర్లు చోరీకి గురైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాల ప్రాంగణంలో విద్యుత్ వైర్లు మోటార్ కనెక్షన్ ఇచ్చి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పాఠశాలలో 28 ఫ్యాన్లు చోరీకి గురయ్యాయని, వారే ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఎస్సై ప్రసాద్‌రెడ్డి ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## క్లుప్తంగా

### వైభవంగా బ్రహ్మోత్సవాలు


అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి


**సంగం:** సంగంలో కొలువైన కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి స్వామి, అమ్మవార్లు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి అశ్వవాహనంపై కొలువు దీర్చారు. ప్రత్యేక పూజల అనంతరం మంగళవాయిద్యాల మధ్య స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం గ్రామ పుర వీధుల్లో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీంద్రబాబు, ప్రధాన అర్చకులు గోపాల కృష్ణ మూర్తి, అర్చకులు నాగేంద్రస్వామి పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్న


పెళ్లేరులో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు


**చేజర్ల:** ప్రతి ఇంటికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఆ పార్టీ నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని పెళ్లేరు దళితవాడలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, పెంచలయ్య, నరసయ్య, వసంత, కోటి, సూర్య పెంచలమ్మ పాల్గొన్నారు

### సంక్షేమ సారథిని దీవించండి


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


**అనుమసముద్రంపేట:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థిక ప్రగతిని చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని దూబగుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపీగా వీ విజయసాయిరెడ్డి బరిలో నిలుస్తున్నారని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వారిని గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరమ్మ, రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బోయళ్ల చెంచురెడ్డి, నాయకులు యానాదిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, రవికుమార్‌రెడ్డి, రంగారెడ్డి, రమణారెడ్డి, మధు, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నను మరోసారి గెలిపిద్దాం



**ఉదయగిరి:** ఇచ్చిన మాట నెరవేర్చడం, చెప్పిన పని చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైజమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని చింతలగుంట, ముత్తరాచుపల్లి, రాఘవరెడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదలకు మంచి చేసే జగనన్నను మరోసారి గెలిపించుకుందామని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు వనిపెంట మధు, నారపరెడ్డి వెంకటరెడ్డి, మెంతెం శ్రీనివాసులురెడ్డి, బొగ్గల కొండారెడ్డి, కంభం మురళీమోహన్‌రెడ్డి, కండ్లగుంట వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, రంగయ్యనాయుడు, దొంతిరెడ్డి ఓబుల్‌రెడ్డి, అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొల్లపల్లి గిరి, దేవరపాటి సురేంద్ర, యనమల వెంగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీలో టీడీపీ కార్యకర్తల చేరిక



**కలిగిరి:** మండలంలోని సిద్ధనకొండూరు ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఉసిరిపాటి హజరత్, దొరబాబు, మస్తాన్ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు పేరుశెట్టి వెంకటరత్నం, రూపినేని రామభద్రరావు, అంబటి మాల్యాద్రి, గోదా శివశంకర్, వలిజాల అనిల్ పాల్గొన్నారు.